# డిజిటల్ గవర్నెన్స్ అమలు చేయాలి

మొదటిపేజీ తరువాయి...



స్పష్టంగా చెప్పారు. వివిధ విభాగాలలోని కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, జీతాలు, బ్యాంక్ అకౌంట్ వివరాలను డిజిటలైజ్ చేయాలన్నారు. రాష్ట్రంలో దాదాపు 4,800 కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలు ఉండగా, ఇందులో 4,300 ఏజెన్సీలు ఉద్యోగులకు ఈఎస్ఐ, పీఎఫ్ చెల్లించడం లేదని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. ఏజెన్సీలకు ప్రభుత్వం చెల్లింపులు చేసినా, ఉద్యోగులకు సమయానికి జీతాలు చెల్లించడం లేదని తెలిపారు. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించి అలాంటి ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. డిజిటల్ గవర్నెన్స్తో ఇలాంటి సమస్యలకు చెక్ పెట్టాలని సూచించారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు 1 నుంచి గరిష్టంగా 5వ తేదీలోగా పారదర్శకంగా జీతాలు చెల్లింపులు జరిపేందుకు డిజిటల్ గవర్నెన్స్ ఉపయోగపడుతుందని అన్నారు. అందుకే పూర్తి వివరాలను డిజిటలైజ్ చేయాలని తెలిపారు. ప్రభుత్వం నుంచి చెల్లింపులు జరిగినప్పటికీ సమయానికి ఉద్యోగులకు జీతాలు చెల్లించని కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. దీనిపై పూర్తిస్థాయిలో కసరత్తు చేసేందుకు వీలుగా ఒక ఉన్నత స్థాయి కమిటీని నియమించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ కమిటీ 100 రోజుల్లో నివేదిక సమర్పించి ఈ అంశాన్ని ఒక కొలిక్కి తీసుకురావాలని ఆదేశించారు. హెల్త్ కార్డులు, ఇతర బెనిఫిట్స్ అమలు చేసేందుకు ప్రభుత్వ ఉద్యోగుల వివరాలను కూడా డిజిటలైజ్ చేయాలని సూచించారు. నిరంతరం మానీటరింగ్ చేసేందుకు ఆర్థిక శాఖ విభాగం ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో ఎంపీ వేం నరేందర్ రెడ్డి , సలహాదారు కె. రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు , ఓండజఆ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ , ఎంసీఆర్ హెచ్ఆర్డీ వైస్ చైర్మన్ శాంతి కుమారి తో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన సేవలందించడమే ప్రభుత్వ లక్ష్యం

మొదటిపేజీ తరువాయి...

కార్యాలయాలు, నిజామాబాద్, వరంగల్ జిల్లాల్లో డీఐజీ కార్యాలయాలను నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. ఈ మొత్తం భవనాల కోసం రెండు విభాగాలకు సంబంధించి 360 కోట్ల రూపాయిలతో పరిపాలనా అనుమతులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ భవనాలన్నీ ఒకే నమూనాలో, ఆధునిక సౌకర్యాలతో నిర్మించి ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించేలా రూపొందిస్తామని చెప్పారు. వీటి నిర్మాణ బాధ్యతను తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్కు అప్పగించినట్లు తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. అద్దె భవనాల్లో ప్రభుత్వ కార్యాలయాలు కొనసాగడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్న పరిస్థితికి శాశ్వత పరిష్కారం చూపేందుకు ఈ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. హౌసింగ్ అధికారులు జిల్లా స్థాయిలో రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకొని కొత్త భవనాల నిర్మాణానికి అవసరమైన స్థలాలను గుర్తించి నిర్మాణ పనులను వేగంగా ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ, రిజిస్ట్రేషన్ సేవలందించే కార్యాలయాలు ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండేలా, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా నిర్మించబడతాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు.

# శాస్త్రీయంగా దర్యాప్తు చేయాలి

మొదటిపేజీ తరువాయి...

నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడానికి,రోజువారీ విధుల్లో స్వీయ సమీక్ష చేసుకునేందుకు ఇది ఉత్తమ వేదిక అని అన్నారు.పోటీల్లో గెలుపు,ఓటముల కంటే పాల్గొనే అధికారులు పొందే అనుభవమే ముఖ్యమని,డ్యూటీ మీట్లో నేర్చుకున్న అంశాలను తమ యూనిట్లలో అమలు చేస్తే పనితీరు మరింత మెరుగుపడుతుందని తెలిపారు. క్షేత్రస్థాయిలో నేరాల దర్యాప్తులో ఎదురయ్యే సవాళ్లకు సంబంధించిన మెళకువలను నేర్చుకునే అవకాశం ఈ డ్యూటీ మీట్ ద్వారా లభిస్తుందని చెప్పారు.శాస్త్రీయ దర్యాప్తు, వేలిముద్రల విశ్లేషణ, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం,కేసుల దర్యాప్తులో అనుసరించాల్సిన విధానాలపై సమగ్ర అవగాహన పెంపొందించుకునేందుకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అలాగే సంక్లిష్టమైన కేసుల పరిష్కారంలో పోలీసులు తమ ఆలోచనలు, అనుభవాలను పరస్పరం పంచుకోవడానికి డ్యూటీ మీట్లు దోహదపడతాయని తెలిపారు. ఈ డ్యూటీ మీట్లో ప్రతిభ కనబరిచిన అధికారులు కాళేశ్వరం జోన్ తరపున హైదరాబాద్లోని మల్కాజిగిరిలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోలీస్ డ్యూటీ మీట్లో పాల్గొంటారని వెల్లడించారు.కాళేశ్వరం జోన్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్లో నాలుగు విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నారు.సైంటిఫిక్ ఎయిడ్స్ టు ఇన్వెస్టిగేషన్ విభాగంలో ఫోరెన్సిక్ సైన్స్,క్రిమినల్ ఇన్వెస్టిగేషన్,క్రిమినల్ లా,రాత పరీక్ష, మెడికో-లీగల్,క్రైమ్ సీన్ ఫోటోగ్రఫీ అంశాలపై రాత, ప్రాయోగిక



పరీక్షలు నిర్వహిస్తారు.యాంటీ సబోటేజ్ చెక్ విభాగంలో వాహనాల తనిఖీ,ప్రాంగణాల తనిఖీ,గదుల తనిఖీ, యాక్సెస్ కంట్రోల్ అంశాలపై పోటీలు నిర్వహిస్తారు.కంప్యూటర్ అవగాహన విభాగంలో కంప్యూటర్ అవగాహన,ఆఫీస్ ఆటోమేషన్, ప్రోగ్రామింగ్ నైపుణ్యాలపై పరీక్షలు నిర్వహిస్తారు.డాగ్ స్క్వాడ్ పోటీలు విభాగంలో ట్రాకింగ్, పేలుడు పదార్థాల గుర్తింపు, మాదకద్రవ్యాల గుర్తింపు వంటి అంశాల్లో పోటీలు నిర్వహిస్తారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్,టాస్క్ ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్, సీసీఎస్ ఏసీపీలు రవీందర్,ప్రవీణ్ కుమార్, సీసీఎస ఇన్స్పెక్టర్లు గోపి, బాబూరావు,సీసీఆర్బీ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్,ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావు,ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్,ఆర్ఐలు దామోదర్,శేఖర్, మల్లేశం,పెద్దన్న, రమేష్తో పాటు కాళేశ్వరం జోన్ పరిధిలోని వివిధ జిల్లాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం, మేడ్చల్, మహేశ్వరంలకు మహర్దశ

మొదటిపేజీ తరువాయి...

సారిస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తూ తెలంగాణను మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని మంత్రి స్పష్టం చేశారు. పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో రూ.338 కోట్లతో 140కు పైగా రహదారి పనులు చేపట్టినట్లు తెలిపారు. గ్రామాలు, బస్తీల్లో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. విద్య, వైద్యం, మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించిందని, ప్రభుత్వ పాఠశాలలను ఆధునిక తెలంగాణ పబ్లిక్ స్కూల్స్గా తీర్చిదిద్దుతున్నట్లు పేర్కొన్నారు. లక్ష్మీరెడ్డి పాలెం వద్ద ఫ్లైఓవర్, అండర్పాస్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ, ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి రూ.338 కోట్ల విలువైన రహదారి పనులు మంజూరు కావడం చారిత్రాత్మకమని పేర్కొన్నారు. ఇందులో సుమారు రూ.275 కోట్ల పనులు నేరుగా ఇబ్రహీంపట్నం పరిధిలో చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గంలో 200 పడకల ఆసుపత్రి, ప్రభుత్వ పాఠశాలల ఆధునీకరణ, రహదారుల విస్తరణ వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతు న్నాయని చెప్పారు. అలాగే రూ.2,300 కోట్లతో సమీకృత మార్కెట్ ఏర్పాటు ద్వారా వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధికి కూడా సమాన ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రోడ్లు, భవనాల శాఖ ద్వారా భారీ స్థాయిలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రధాన రహదారులను నాలుగు లేన్లుగా అభివృద్ధి చేయడం ద్వారా రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు ఉపాధి, పెట్టుబడులు, ప్రాంతీయ అభివృద్ధికి ఊతం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ చంద్రారెడ్డి, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# టీఆర్ఎస్ పార్టీ పేరుపై కవితకు ఢిల్లీ హైకోర్టులో ఊరట

మొదటిపేజీ తరువాయి...



అభ్యంతరాలు వచ్చాయని, గతంలో ఇలాంటి వ్యవహారాల్లో ఎవరికీ వ్యక్తిగతంగా వాదనలు వినడానికి అవకాశం ఇవ్వలేదని కోర్టుకు వివరించారు. టీఆర్ఎస్ పేరును కేటాయించడం సాధ్యం కాదని ఇప్పటికే కవితకు స్పష్టం చేసినట్లు ఈసీ తరఫు న్యాయవాది తెలిపారు. మరోవైపు కవిత తరఫు న్యాయవాది మాత్రం టీఆర్ఎస్ పేరును ఆమెకు కేటాయించాలని కోర్టులో వాదనలు వినిపించారు. ఎన్నికల సంఘం జారీ చేసిన నోటీసుల నేపథ్యంలో కవితకు వాదనలు వినిపించే అవకాశం ఇవ్వకుండానే ప్రతికూల నిర్ణయం తీసుకోవడం సముచితం కాదని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఇరు పక్షాల వాదనలు విన్న ఢిల్లీ హైకోర్టు వారం రోజుల్లో కవిత అభిప్రాయాలను తెలిపిన తర్వాత వ్యక్తిగతంగానూ ఆమె వాదనలు విని తుది నిర్ణయం తీసుకోవాలని ఈసీకి ఢిల్లీ హైకోర్టు సూచించింది.

# 13నుంచి ఆల్బెండజోల్ మాత్రలు పంపిణి



**జయశంకర్ భూపాలపల్లి07:** ఈ నెల 13వ తేదీన నిర్వహించనున్న పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.?జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో డివార్మింగ్ డే ముందస్తు ఏర్పాట్లపై విద్యా, వైద్య, పంచాయతీరాజ్, మున్సిపల్ తదితర శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ?ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 1 నుండి 19 ఏళ్ల వయస్సు గల 70,700 మంది పిల్లలను ఈ కార్యక్రమం కోసం గుర్తించడం జరిగిందని తెలిపారు. విద్యా, వైద్య, మున్సిపల్, పంచాయతీ రాజ్ మరియు అంగన్వాడీ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి, 1-19 సంవత్సరాలున్న ఏ ఒక్కరు మిగిలిపోకుండా వంద శాతం లక్ష్యాన్ని పూర్తి చేయాలని సూచించారు. ఈ మాత్రలు తీసుకోవడం వల్ల పిల్లల్లో నట్టల నివారణ ద్వారా రక్తహీనత తగ్గి శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఎదుగుతారని, ఈ కార్యక్రమంపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. మాత్రలు తీసుకోవడం వల్ల ఎదుగుదల బావుంటుందని, అనారోగ్యం బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, అంగన్ వాడి కేంద్రాల్లో అవగహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంపై పంచాయతీలు, మున్సిపాలిటీలో టామ్ టామ్ ద్వారా విస్తృతంగా అవగహన కల్పించాలని ఆయన స్పష్టం చేశారు.?ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా మధు సూదన్, డిఆర్వో వసంత కుమారి, డీఈఓ రాజేందర్, సంక్షేమ అధికారి మల్లీశ్వరి, మున్సిపల్, పంచాయతీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర పథకాలఅమలులోజాప్యానికి తావివ్వొద్దు

మొదటిపేజీ తరువాయి...




అధికారులకు సూచించారు. జిల్లాలో ప్రతి గ్రామానికి మొబైల్ నెట్వర్క్ అందుబాటులో ఉండేలా కొత్త టవర్ల ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని చెప్పారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వ్యవసాయ శాఖ చర్యలు చేపట్టాలని, 'కపాస్ కిసాన్' యాప్ పనితీరు, సబ్సిడీ విత్తనాల పంపిణీపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.సమీక్ష సందర్భంగా కొన్ని శాఖల అధికారులు తమ శాఖల పనితీరుపై స్పష్టమైన సమాధానాలు ఇవ్వకపోవడంపై ఎంపీ అసంతృప్తి వ్యక్తం చేశారు. పనితీరులో మార్పు తీసుకురావాలని హెచ్చరించారు.జిల్లా కలెక్టర్ కె. హరిత మాట్లాడుతూ జిల్లాలో మానవ వనరుల కొరత కారణంగా ఒకే అధికారి రెండు, మూడు శాఖల బాధ్యతలు నిర్వహించాల్సి వస్తోందన్నారు. దీంతో ఆశించిన స్థాయిలో ఫలితాలు సాధించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. ఇకపై ప్రతి మూడు నెలలకు ఒకసారి 'దిశ' సమావేశం నిర్వహించాలనే ఆదేశాలు వచ్చాయని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్బాబు మాట్లాడుతూ మొబైల్ టవర్ల నిర్మాణంలో అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. గ్రామీణాభివృద్ధి శాఖ నిధుల కేటాయింపులో కూడా తమ నియోజకవర్గానికి తగిన ప్రాధాన్యం లభించడం లేదన్నారు. పనులు జరగడం లేదని చెప్పడమే కాకుండా కాంట్రాక్టర్లతో సమన్వయం చేసి పూర్తి చేయించే బాధ్యత అధికారులదేనని పేర్కొన్నారు.ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ అధికారులు ప్రోటోకాల్ను పాటించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాకు కొత్తగా వచ్చిన అధికారులు ప్రజాప్రతినిధులను మర్యాదపూర్వకంగా కలవడం లేదని, దీంతో సమన్వయం లోపిస్తోందన్నారు. తన నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో పోడు భూముల సమస్యపై ప్రస్తుత ఏడాదికి యథాతథ స్థితి కొనసాగించి, వచ్చే ఏడాది జాయింట్ సర్వే నిర్వహించి నిర్ణయం తీసుకునేలా అటవీ శాఖను ఆదేశించాలని ఎంపీని కోరారు.సమావేశంలో ఐటీడీఏ పీవో మంద మకరంద, అదనపు కలెక్టర్లు డేవిడ్, యువరాజ్ మర్మాట్, సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల, డీఆర్ఓ వేణు, ఆసిఫాబాద్ మున్సిపల్ చైర్మన్ మెంగ్రే ఆకాష్తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఎలాంటి పరిస్థితుల్లోనూ రాష్ట్రంలోతాగునీటి సమస్య తలెత్తనివ్వం

మొదటిపేజీ తరువాయి...

ఆదేశించారు.రాష్ట్రంలోని గ్రామీణ జనావాసాలకు ప్రధానంగా కృష్ణా, గోదావరి బేసిన్ల ఉపరితల జల వనరుల నుంచి శుద్ధి చేసిన తాగునీటిని సరఫరా చేస్తున్నట్లు సమావేశంలో వివరించారు. తాగునీటి కోసం వినియోగిస్తున్న 29 జలాశయాల నుంచి 123 నీటి శుద్ధి కేంద్రాల ద్వారా గ్రామీణ ప్రాంతాలకు నీరు సరఫరా అవుతున్న నేపథ్యంలో, ప్రతి జలాశయంలో 45 రోజులు, 90 రోజులు, 180 రోజుల అవసరాలకు అనుగుణంగా నీటి లభ్యతపై మంత్రి సమీక్షించారు.అన్ని జలాశయాల్లో నీటి మట్టాలను ప్రతిరోజూ పర్యవేక్షిస్తూ ఇరిగేషన్ శాఖ అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకోవాలని మంత్రి ఆదేశించారు. తాగునీటి అవసరాలకు సరిపడా నీటి నిల్వలను ప్రతి జలాశయంలో ముందుగానే నిర్ధారించాలని సూచించారు. జూలై నెలాఖరు వరకు తగిన నీటి ప్రవాహం లేకపోతే అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి ఉదయసముద్రానికి, తుపాకులగూడెం బ్యారేజ్ నుంచి దుమ్ముగూడెంకు నీటిని విడుదల చేసేలా ఇరిగేషన్ అధికారులతో సమన్వయం చేసుకోవాలని మంత్రి సీతక్క ఆదేశించారు.ప్రస్తుతం సింగూర్ ప్రాజెక్టులో నీటి నిల్వలు తక్కువగా ఉన్న నేపథ్యంలో, రాబోయే 45 రోజుల్లో సింగూర్లోకి తగిన నీటి ప్రవాహం రాకపోతే సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి (పాక్షికంగా), నిజామాబాద్ (పాక్షికంగా) జిల్లాల్లోని గ్రామీణ జనావాసాలు, పట్టణ ఆధారిత నివాస ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని అధికారులు వివరించారు. దీనిపై స్పందించిన మంత్రి, ఆయా ప్రాంతాల్లో భూగర్భ జలాల ఆధారిత తాగునీటి పథకాలను వినియోగించేలా తక్షణమే సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే రాష్ట్రంలోని అన్ని నివాస ప్రాంతాలకు స్థానిక మంచి నీటి వనరులను వినియోగిస్తూ ప్రత్యామ్నాయ తాగునీటి సరఫరా వ్యవస్థను సిద్ధంగా ఉంచాలని సూచించారు. స్థానిక నీటి వనరులు అందుబాటులో లేని ప్రాంతాల్లో బోర్వెల్లను లోతుగా తవ్వడం, ఫ్లషింగ్ చేయడం, అవసరమైతే బోర్వెల్లను అద్దెకు తీసుకోవడం వంటి చర్యలకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.ఎల్నినో ప్రభావం లేదా ఇతర వాతావరణ పరిస్థితుల కారణంగా ఎలాంటి తాగునీటి సంక్షోభం తలెత్తకుండా ప్రభుత్వం పూర్తిస్థాయి అప్రమత్తతతో పనిచేస్తోందని మంత్రి తెలిపారు. ప్రతి గ్రామం, ప్రతి నివాస ప్రాంతానికి నిరంతరాయంగా సురక్షితమైన తాగునీరు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేసి ముందస్తు చర్యలను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు.ఈ సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ దాన కిషోర్, మిషన్ భగీరథ ఇంజనీర్-ఇన్-చీఫ్ కృపాకర్ రెడ్డి, ఇతర చీఫ్ ఇంజనీర్లు, బోర్డు సభ్యులు పాల్గొన్నారు


# మంత్రిపొంగులేటిశ్రీనివాస్రెడ్డి వనపర్తికి రాక

మొదటిపేజీ తరువాయి...

ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన ప్రోసిడింగ్ కాపీలను అందజేస్తారు.అనంతరం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసిడెంట్ కాపీలను అందజేస్తారు.అనంతరం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతారు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివసేన రెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పాల్గొంటారు.ఇట్టి కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, పట్టణాధ్యక్షులు, మార్కెట్ యార్డ్ అధ్యక్షులు ఉపాధ్యక్షులు, మండల అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గం, ఒం లు, సింగిల్ విండో అధ్యక్షులు ఉపాధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్లు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్లు మాజీ కౌన్సిలర్లు, సర్పంచులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, జిల్లా మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉపాధ్యక్షులు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అనుబంధ సంఘాల నాయకులు అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా సమైక్య సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు పెద్దలు హాజరవ్వాలని విజ్ఞప్తి.

## ఎన్హెచ్-44పై నిఘా మరింత పటిష్ఠం

# తూప్రాన్ టోల్గేట్ కంట్రోల్ రూమ్ను తనిఖీ చేసిన అదనపు ఎస్పీ



**మెదక్ తూప్రాన్ జులై 07:** జాతీయ రహదారి-44పై భద్రతా పర్యవేక్షణను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఐపీఎస్ సూచించారు. మంగళవారం తూప్రాన్ టోల్గేట్ వద్ద ఉన్న కంట్రోల్ రూమ్ను ఆయన పరిశీలించి సీసీ కెమెరాల పనితీరును తనిఖీ చేశారు.ఎన్హెచ్-44పై వాహనాల రాకపోకలను నిరంతరం పర్యవేక్షిస్తూ అనుమానాస్పద వాహనాలు, వ్యక్తుల కదలికలను వెంటనే గుర్తించి సంబంధిత పోలీసు స్టేషన్లకు సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. సీసీ కెమెరాలు ఎల్లప్పుడూ పనిచేసే స్థితిలో ఉండేలా నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.ఈ సందర్భంగా కంట్రోల్ రూమ్లో అత్యవసర పరిస్థితుల్లో సిబ్బంది తీసుకునే చర్యలు, సమాచార సేకరణ, స్థానిక పోలీసు స్టేషన్లతో సమన్వయం, స్పందించే విధానాన్ని అదనపు ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. అత్యవసర సమయంలో ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే స్పందించి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించడం ద్వారా నేరాల నియంత్రణతో పాటు రహదారి భద్రతను మరింత బలోపేతం చేయవచ్చని అదనపు ఎస్పీ పేర్కొన్నారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ వెంట తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, ఎస్ఐ గంగరాజు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

జననినాదం
బుధవారం 08 జూలై2026

# ప్రభుత్వ పాఠశాలలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధిజూలై 07:** ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని వేమనపల్లి మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాలలో కొనసాగుతున్న అదనపు తరగతి గదుల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తూ విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో పాఠశాలలో చేపట్టిన అదనపు గదుల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, భోజనశాల నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించాలని తెలిపారు. తరగతి గదులు, వసతి గదులు, వంటశాల, పరిసరాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం, శుద్ధమైన త్రాగునీరు అందించాలని, వర్షాకాలం దృష్ట్యా విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించాలని, ఆ దిశగా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాలలో సకల సదుపాయాలు కల్పించడం జరిగిందని, విద్యార్థుల సంఖ్య పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండలంలోని గొర్లపల్లి గ్రామంలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పరిశీలించారు. బూత్ స్థాయి అధికారుల ద్వారా ప్రజలకు ఎన్యుమరేషన్ ఫారాలు అందించడం జరిగిందని, ఫారాలు పూరించిన తర్వాత బూత్ స్థాయి అధికారులు సేకరించి వాటిలోని సమాచారాన్ని బిఎల్ఓ యాప్ లో డిజిటలైజ్ చేయడం



జరుగుతుందని తెలిపారు. ప్రజలకు అందించిన ఎన్యుమరేషన్ ఫారాలను సరైన సమాచారంతో నింపడంలో బూత్ స్థాయి ఏజెంట్లు, వాలంటీర్లు ప్రజలకు సహకరించి, స్పష్టమైన సమాచారాన్ని పొందుపరిచేలా కృషి చేయాలని తెలిపారు. ఈ నెల 24వ తేదీ వరకు గడువు ఉన్నందున ఓటరు వివరాలను నింపిన ఎన్యుమరేషన్ ఫారాలను అందించని పక్షంలో ఓటు కోల్పోయే అవకాశం ఉందని, బూత్ స్థాయి ఏజెంట్లు, వాలంటీర్లు, యువత ఫారం పూరింపులో ప్రజలకు సహకరించాలని తెలిపారు. సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా 2002 సంవత్సరంలో ఓటు హక్కు కలిగిన వారి కుటుంబ సభ్యులను అనుసంధానం చేస్తూ ప్రస్తుత సవరణ ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని, డబుల్, షిఫ్టెడ్, డెత్ ఓటర్ల తొలగింపు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. అనంతరం మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి సిబ్బంది హాజరు, భూభారతి రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తుల పెండెన్సీ పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం భూభారతి దరఖాస్తులను రికార్డులతో సరిచూసి క్షేత్రస్థాయి పరిశీలన చేసి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వివిధ ధ్రువపత్రాల కొరకు అందిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తదనంతరం చెన్నూర్ పట్టణంలో కొనసాగుతున్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నిర్మాణ పనులను సందర్శించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సాయికృష్ణ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుమారస్వామి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాముకు పటిష్ట భద్రత

## నెలవారీ తనిఖీలో పరిశీలించిన కలెక్టర్ హరిత

**జననినాదం,ఆసిఫాబాద్జిల్లా ప్రతినిధి జూలై 07:** జిల్లా కేంద్రంలోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈవీఎంలు) భద్రపరిచిన గోదాము వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు అమల్లో ఉన్నాయని కలెక్టర్ కె. హరిత తెలిపారు. మంగళవారం నెలవారీ తనిఖీల్లో భాగంగా ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు జమీల్‌తో కలిసి ఈవీఎం గోదామును సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గోదాము వద్ద 24 గంటలపాటు భద్రతా సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని చెప్పారు. సీసీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా కొనసాగుతోందని, ఈవీఎంల భద్రత విషయంలో ఎలాంటి అలసత్వానికి తావు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.



గోదాము వద్ద భద్రతా ప్రమాణాలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. తనిఖీలో నాయబ్ తహసీల్దార్ శ్యామ్‌లాల్, ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అమ్మన మడుగు నిరూపయోగం

## 25 ఏళ్లైనా చుక్క నీరు లేదు!
## తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు కోవ విజయ్
## నిధులపై విచారణ జరపాలని డిమాండ్



**జననినాదం,సిర్పూర్(యు),కెరమెరి జూలై 07:** కెరమెరి మండలం కేస్లాగూడలోని అమ్మన మడుగు ప్రాజెక్టు నిర్మించి పాతికేళ్లు గడిచినా రైతులకు చుక్క సాగునీరు అందలేదని తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు కోవ విజయ్ కుమార్ ఆరోపించారు. ప్రాజెక్టు పేరుతో గతంలోనూ, ఇటీవల కూడా నిధులు మంజూరు చేసినప్పటికీ పనులు మాత్రం ముందుకు సాగలేదని విమర్శించారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ, సుమారు 250 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో నిర్మించిన ప్రాజెక్టు నేటికీ రైతులకు ఉపయోగపడడం లేదన్నారు. కేస్లాగూడ, కేరామెరి గ్రామాల రైతులు ఇప్పటికీ వర్షాధార వ్యవసాయానికే పరిమితమయ్యారని చెప్పారు. రెండు నెలల క్రితం ప్రాజెక్టు మరమ్మతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.11.76 కోట్లను మంజూరు చేసినట్లు ప్రకటించినా, ఇప్పటి వరకు ఎలాంటి పనులు ప్రారంభించలేదని ఆరోపించారు. కాలువలను కూడా అసంపూర్తిగా తవ్వి వదిలేయడంతో సాగునీటి లక్ష్యం పూర్తిగా విఫలమైందన్నారు. ఈ పరిస్థితి చూస్తుంటే నిధులు కేవలం కాంట్రాక్టర్ల ప్రయోజనాల కోసమే మంజూరైనట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. అమ్మన మడుగు ప్రాజెక్టును వెంటనే పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని, గతంలోనూ, ప్రస్తుతం మంజూరైన నిధుల వినియోగంపై ప్రత్యేక విచారణ చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం, జిల్లా అధికారులు తక్షణ చర్యలు తీసుకోకపోతే కేస్లాగూడ, కేరామెరి గ్రామాల రైతులను ఏకం చేసి భారీ స్థాయిలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

# పోడు రైతుల ధర్నా.. కలెక్టరేట్ వద్ద ఉద్రిక్తత

## వర్షంలోనూ ఆందోళన.. ప్రభుత్వంపై ఎమ్మెల్యే కోవా లక్ష్మీ విమర్శలు

**జననినాదం,ఆసిఫాబాద్జిల్లా ప్రతినిధి జూలై 07:** పోడు భూములకు పట్టాలు మంజూరు చేయాలని కోరుతూ కెరామెరి మండల సుర్దాపూర్ గ్రామానికి చెందిన పోడు రైతులు మంగళవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నా నిర్వహించారు. వర్షం కురుస్తున్నా రైతులు ఆందోళనను కొనసాగించారు. ఎమ్మెల్యే కోవా లక్ష్మీ ధర్నాలో పాల్గొని రైతులకు మద్దతు తెలిపారు. ధర్నా అనంతరం రైతులతో కలిసి కలెక్టరేట్‌లోకి వెళ్లి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసేందుకు ఎమ్మెల్యే ప్రయత్నించగా ప్రధాన గేటు వద్ద పోలీసులు అడ్డుకోవడంతో కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది.





ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోవ లక్ష్మీ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పోడు రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పోడు రైతులు అధికారుల వేధింపులకు గురవుతున్నారని ఆరోపించారు. పోడు భూముల సర్వేను వెంటనే పూర్తి చేసి అర్హులైన ప్రతి రైతుకు పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం రైతుల తరఫున జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.

# ఎన్యుమరేషన్ ఫారాల డిజిటైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు

**జననినాదం,మంచిర్యాల ప్రతినిధిజూలై 07:** ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఎన్యూమరేషన్ ఫారాల డిజిటైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. మంగళవారం లక్షెట్టిపేట పట్టణం, దండేపల్లి మండలంలోని మేదరిపేట గ్రామపంచాయతీ కార్యాలయం లలో ఏర్పాటు చేసిన ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం హెల్ప్ డెస్క్ లను సందర్శించి బూత్ స్థాయి అధికారులకు పలు సూచనలు చేశారు. ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా పంపిణీ చేసిన ఎన్యుమరేషన్ ఫారాల డిజిటైజ్ ప్రక్రియ వేగవంతం చేసి, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం దండేపల్లి, లక్షెట్టిపేట, జన్నారం మండలాల తహసిల్దార్ కార్యాలయాలను బి సెక్షన్ సూపరింటెండెంట్ తో కలిసి సందర్శించి సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం, ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం, భూభారతి పెండింగ్ దరఖాస్తులు, భూ సేకరణ సంబంధిత అంశాలపై కార్యాలయ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. సాదా బైనమా దరఖాస్తుల పరిష్కారంలో భాగంగా క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా భూ



సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి భూభారతి పోర్టల్ ను అందుబాటులోకి తీసుకువచ్చి రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, విరాసత్ ఇతర సేవలను, భూ సంబంధిత సర్వీసులను నిబంధనల ప్రకారం వేగవంతంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల పరిష్కరణ వేగవంతం చేయాలని తెలిపారు. భూ సేకరణ ప్రక్రియలో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం విషయంలో నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని, కార్యాలయానికి వచ్చే ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలని, సర్టిఫికెట్లను నిబంధనలకు లోబడి నిర్ణీత గడువులోగా జారీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల తహశీల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య

**జననినాదం,మంచిర్యాల ప్రతినిధిజూలై 07:** ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని మంచిర్యాల పట్టణంలో గల రాజీవ్ నగర్ లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న అదనపు గదులు, భోజనశాల, వంటగది పనులను మండల విద్యాధికారి, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్, ఏఈఈ (ఈడబ్ల్యూఐడీసీ), కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్, కార్పొరేటర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థినులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతి, పారిశుధ్య సౌకర్యాలు కల్పించేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. కొనసాగుతున్న నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని తెలిపారు. విద్యార్థుల విద్యాభ్యాసం, వసతి, భోజనం, త్రాగునీరు, పారిశుధ్యం, ఇతర మౌలిక సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాలలో ఉన్న డ్రైనేజీ సమస్యపై మున్సిపల్ అధికారులతో మాట్లాడి నిర్మాణ పనులను వేగవంతం



చేసి వర్షాకాలంలో నీరు నిల్వ ఉండకుండా తగిన చర్యలు చేపట్టాలని, విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పాఠశాలలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్--2026 ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. బి.ఎల్.ఓ.లు నిర్వహిస్తున్న ఎన్యూమరేషన్ ఫారాల పూరింపు ప్రక్రియను పరిశీలించి, అక్కడికి వచ్చిన ఓటర్లతో మాట్లాడారు. ఓటరు వివరాలను ఖచ్చితంగా నమోదు చేయడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు జాబితాలో నమోదు అయ్యేలా పారదర్శకంగా విధులు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల కోసం శ్రీ మరికంబా దేవి, రామక్కా అవ్వా దేవి 101 బిందెలతో అభిషేకం

**కౌతాళం 07:** వర్షాలు లేక రైతులు ఎండి పోయే పంట పొలాలను చూస్తూ ఉక్కిరి బిక్కిరి అవుతున్నరు. వేలల్లో పెట్టుబడి పెట్టి విత్తనాలు నాటక భయం తో ఆందోళన చెందుతున్నారు మంగళవారం కౌతాళం మండలంలో వెలిసిన శ్రీ మారికాంబ దేవి.రమక్క అవ్వా దేవి పాదాలకు 101 బిందె నీళ్లు పోసి అభిషేకంలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సకాలంలో వర్షాలు వచ్చి పంట పొలాలు పండాలని గ్రామ పెద్దలు ప్రజలు ప్రత్యేక పూజలు చేసి టెంకాయలు పిండివంటలు సమర్పించారు.



# హాస్టల్‌లో సెల్‌ఫోన్ల మోజు..?

## అధ్యయన వేళల్లోనూ మొబైల్ వినియోగమంటూ ఆరోపణలు.. పర్యవేక్షణ పెంచాలని తల్లిదండ్రుల డిమాండ్





**జననినాదం,వాంకిడి,ఆసిఫాబాద్జిల్లా ప్రతినిధి జూలై 07:** పేద, గిరిజన విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి ప్రభుత్వ హాస్టళ్లను నిర్వహిస్తున్నప్పటికీ, వాంకిడి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అనుబంధంగా ఉన్న హాస్టల్‌లో అధ్యయన వాతావరణం దెబ్బతింటోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. హాస్టల్‌లో ఉంటున్న కొందరు విద్యార్థులు చదువు వేళల్లో కూడా సెల్‌ఫోన్లలో ఎక్కువ సమయం గడుపుతున్నారని, దీనికి వార్డెన్, వాచ్‌మెన్‌ల పర్యవేక్షణ లోపమే కారణమని స్థానికులు పేర్కొంటున్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులు నాణ్యమైన బోధన అందిస్తున్నప్పటికీ, హాస్టల్‌లో సరైన పర్యవేక్షణ లేకపోవడంతో కొందరు విద్యార్థులు సోషల్ మీడియా, వీడియోలు, ఆన్‌లైన్ గేమ్స్‌లో సమయం వృథా చేస్తూ చదువుపై ఆసక్తి కోల్పోతున్నారని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితి కొనసాగితే విద్యార్థుల విద్యా ప్రగతిపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని అభిప్రాయపడుతున్నారు. హాస్టల్‌లో అధ్యయన సమయాల్లో వార్డెన్‌లు, సిబ్బంది క్రమం తప్పకుండా పర్యవేక్షణ నిర్వహించాలని, విద్యార్థుల వద్ద అనుమతి లేని సెల్‌ఫోన్లు ఉండకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టి వాస్తవ పరిస్థితులను పరిశీలించి, అవసరమైతే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ ఆరోపణలపై సంబంధిత హాస్టల్ వార్డెన్‌లు, ప్రధానోపాధ్యాయులు లేదా విద్యాశాఖ అధికారుల అధికారిక స్పందన ఇంకా వెలువడాల్సి ఉంది. ఆరోపణలు వాస్తవమా కాదా అనే విషయాన్ని సంబంధిత అధికారులు సమగ్రంగా పరిశీలించి, వాస్తవాలు వెల్లడించడం ద్వారా విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఉన్న సందేహాలను నివృత్తి చేయాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

**అర్హులైన ప్రతి ఓటరికి జాబితాలో స్థానం కల్పించాలి**

**మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాంచందర్**



**జననినాదం,తిర్యాణి 07:** మండలంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని తిర్యాణి మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాంచందర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో బీఎల్ఏలు, బీఎల్వోలు చేపడుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చూడాలని, అనర్హుల పేర్లను తొలగించాలని సూచించారు. బూత్ లెవల్ అధికారులు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను పూర్తిస్థాయిలో ధృవీకరించాలని, గతంలో డూప్లికేట్ పేర్లు, మృతుల పేర్లు, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారి పేర్లు జాబితాలో ఉన్నాయని, ఈసారి అలాంటి లోపాలకు తావివ్వకూడదన్నారు. 18 ఏళ్లు నిండిన యువత కొత్తగా ఓటరు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తే ప్రజాప్రతినిధులుగా నిలదీస్తామని హెచ్చరించారు. ప్రజలంతా తమ గ్రామంలోని బీఎల్వోను సంప్రదించి సంబంధిత ఫారాల ద్వారా దరఖాస్తులు సమర్పించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు కూన సురేష్, పలువురు పాల్గొన్నారు.

## ఆనకట్ట మరమ్మతులు చేపట్టాలి.. లేదంటే ఆందోళనలు

**డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్**



**జననినాదం,ఆసిఫాబాద్జిల్లా ప్రతినిధి జూలై 07:** జిల్లాలోని ప్రజలకు గిరిజన పోరాటయోధుడు కుమురం భీమ్ నినాదమైన జల్--జంగల్--జమీన్లో మొదటిదైన 'జల్' (నీరు) దక్కని పరిస్థితి నెలకొందని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్ విమర్శించారు. 2007లో 10 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించిన ప్రాజెక్టు ద్వారా 45,500 ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యాన్ని ప్రభుత్వం విస్మరించిందన్నారు. ఆనకట్ట కుంగిపోవడంతో నీటి నిల్వ సామర్థ్యం దాదాపు 4 టీఎంసీలకు తగ్గిపోయిందని, దీంతో సాగునీటితో పాటు మిషన్ భగీరథ తాగునీటి సరఫరాపైనా ప్రభావం పడే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. నవేగూడ, ఘాట్ జనగాం, తేజపూర్ వరకు కాలువలు నిర్మించినా రైతులకు నీరు అందడం లేదని, దీంతో రైతులు బోర్లు వేసుకుని సాగు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. గత ఇన్చార్జి మంత్రి సీతక్క ఇచ్చిన హామీ అమలు కాలేదని, ప్రస్తుతం ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, స్థానిక ఎమ్మెల్యే కోవ లక్ష్మి కూడా మరమ్మతుల కోసం చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. వర్షాలు అధికంగా కురిస్తే ఆనకట్ట పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉందని, అలాంటి పరిస్థితి ఏర్పడితే నవేగూడ, ఖిరిడీ, ఘాట్ జనగాం, తేజిగూడ, జైత్పూర్, బోర్డా, గుండి గ్రామాల ప్రజలతో కలిసి జిల్లా కలెక్టరేట్ వరకు పాదయాత్ర నిర్వహించి కలెక్టర్ కార్యాలయం, ఎమ్మెల్యే, మంత్రి కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గెడం టికానంద్, ఉపాధ్యక్షుడు దుర్గం నిఖిల్, జిల్లా సహాయ కార్యదర్శి దుర్గం రాజ్కుమార్, నాయకులు వెంకటేష్, శ్రీరామ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

**డిపిటి ఎంహెచ్వో డాక్టర్ నాగేందర్**

**తిర్యాణి పీహెచ్సీలో రికార్డుల తనిఖీ..**

**సిబ్బందికి పలు సూచనలు**



**జననినాదం,తిర్యాణి 07:** ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని డివైడీఎంహెచ్వో డాక్టర్ నాగేందర్ అన్నారు. మంగళవారం తిర్యాణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన ఆయన ఆస్పత్రిలో నిర్వహిస్తున్న అన్ని రికార్డులను పరిశీలించి, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణుల ఏఎన్సీ పరీక్షలు, హైరిస్క్ గర్భిణుల పర్యవేక్షణ, పిల్లల్లో పోషకాహార లోపం గుర్తింపు, రక్తహీనత నివారణ కార్యక్రమాలను మరింత పటిష్ఠంగా అమలు చేయాలని సూచించారు. నవజాత శిశువులకు తప్పనిసరిగా తల్లిపాలు అందేలా అవగాహన కల్పించాలని, ఎన్సీడీ, టీబీ కేసులను సకాలంలో గుర్తించి చికిత్స అందించాలన్నారు. వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, చికెన్గున్యా వంటి వ్యాధుల నివారణకు డ్రైడే కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తూ ప్రజల్లో పరిశుభ్రతపై చైతన్యం కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్సీ సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణ, ఆర్బీఎస్కే వైద్యాధికారి డాక్టర్ కౌటిల్య, హోమియోపతి వైద్యాధికారి డాక్టర్ శ్రీవాణి, డివిజనల్ సబ్ యూనిట్ అధికారి శ్యాంలాల్, సబ్ యూనిట్ అధికారి నైతం శ్రీనివాస్, సూపర్వైజర్ రత్నమాల, డీఎంహెచ్వో కార్యాలయ డీఈఓ శివ, పీహెచ్సీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్నారుల ఆరోగ్యానికి 'న్యూట్రి గార్డెన్' భరోసా

- మందగూడ సర్పంచ్ తుంరం గోపాల్
- అంగన్వాడీ కేంద్రంలో విత్తనాలు నాటిన వైనం



**జననినాదం,తిర్యాణి 07:** న్యూట్రి గార్డెన్లు కేవలం తోటలు మాత్రమే కాదని, చిన్నారుల ఆరోగ్యానికి భరోసానిచ్చే పోషకాహార కేంద్రాలని ?మందగూడ సర్పంచ్ తుంరం గోపాల్ అన్నారు. మందగూడ గ్రామపంచాయతీ అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం న్యూట్రి గార్డెన్లో వంకాయ, మిర్చి, టమాటా, పాలకూర, బెండకాయ తదితర కూరగాయల విత్తనాలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి అంగన్వాడీ కేంద్రంలో 'న్యూట్రి గార్డెన్'ను అభివృద్ధి చేసి, చిన్నారులకు తాజా, పోషక విలువలతో కూడిన కూరగాయలను అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పూర్తిగా సేంద్రీయ పద్ధతిలో పండే కూరగాయలను చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందించడం ద్వారా వారిలో పోషకాహార లోపాన్ని సమర్థవంతంగా నివారించవచ్చన్నారు. ఇదే స్ఫూర్తితో గ్రామ ప్రజలందరూ తమ ఇళ్ల ప్రాంగణాల్లో కిచెన్ గార్డెన్లు (ఇంటి తోటలు) ఏర్పాటు చేసుకుని, ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవరచుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేష్ గౌడ్, అంగన్వాడీ టీచర్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాల అరచేతిలో రైతులు..

**శిథిల భవనంలోనే రైతు భరోసా కేంద్రం**

**విత్తనాల కోసం వచ్చిన రైతులు బయటే నిరీక్షణ**

**ప్రమాదకర భవనంలోనే విధులు నిర్వహిస్తున్న అధికారులు**

**తక్షణమే స్పందించి భద్రతా చర్యలు చేపట్టాలని రైతుల విజ్ఞప్తి**



**రాజవొమ్మంగి,07:** రైతులకు నాణ్యమైన సేవలు అందించాల్సిన రైతు భరోసా కేంద్రం ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుని ప్రమాద ఘంటికలు మోగిస్తోంది. మంగళవారం విత్తనాల పంపిణీ కోసం పెద్ద సంఖ్యలో రైతులు కేంద్రానికి చేరుకోగా, భవనం పరిస్థితి చూసి పలువురు లోపలికి వెళ్లేందుకు భయపడి బయటే నిలబడి తమ వంతు కోసం వేచి చూడాల్సి వచ్చింది.విత్తనాలు తప్పనిసరిగా తీసుకోవాల్సిన అవసరం ఉన్న కొందరు రైతులు మాత్రం ప్రాణాలను పణంగా పెట్టి భవనం లోపలికి వెళ్లి నిల్చున్నారు. భవనం గోడల్లో పగుళ్లు, స్లాబ్ పెచ్చులు ఊడిపోతున్న ఆనవాళ్లు స్పష్టంగా కనిపిస్తున్నాయి. భవనం చుట్టూ చెట్ల వేర్లు విస్తరించి గోడల అడుగు భాగాన్ని దెబ్బతీస్తుండటంతో భవనం మరింత బలహీనపడిందనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఎప్పుడు ఏ భాగం కూలిపోతుందో తెలియని పరిస్థితి నెలకొంది.మరోవైపు ఇదే భవనంలో వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది ప్రతిరోజూ విధులు నిర్వహించడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. రైతులు, అధికారులు, సిబ్బంది నిత్యం రాకపోకలు సాగించే ఈ భవనం ఏ క్షణంలోనైనా ప్రమాదానికి దారితీసే అవకాశముందనే అభిప్రాయం స్థానికుల్లో వ్యక్తమవుతోంది.ప్రాణ నష్టం సంభవించిన తర్వాత స్పందించడం కంటే, ముందస్తు జాగ్రత్తగా సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే భవనం స్థితిపై సాంకేతిక పరిశీలన నిర్వహించి, అవసరమైతే మరమ్మతులు చేపట్టడం లేదా రైతు భరోసా కేంద్రాన్ని తాత్కాలికంగా సురక్షితమైన భవనానికి తరలించడం అత్యవసరమని రైతులు కోరుతున్నారు. రైతుల భద్రతతో పాటు విధులు నిర్వహిస్తున్న అధికారుల భద్రతను కూడా దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగం తక్షణమే స్పందించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## విప్లవ నేతల ఆశయాలే నేటికీ మార్గదర్శకం

**సంస్మరణ సభను విజయవంతం చేయాలి**

**నేతావత్ రాందాస్**



**జననినాదం, ఉట్నూర్ 07:** అమర విప్లవ నాయకులు దేవులపల్లి వెంకటేశ్వరరావు, తరిమెల నాగిరెడ్డి, విజయ్శర్మ ఆశయాలు నేటి ప్రజా ఉద్యమాలకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేతావత్ రాందాస్ అన్నారు. ఈ నెల 27న మధ్యాహ్నం 3 గంటలకు పాత ఉట్నూరులోని తరిమెల నాగిరెడ్డి నగర్లో నిర్వహించనున్న అమరుల సంస్మరణ సభ గోడ పోస్టర్లను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవులపల్లి వెంకటేశ్వరరావు, తరిమెల నాగిరెడ్డి చూపిన విప్లవ బాట నేటికీ ప్రజా ఉద్యమాలకు దిశానిర్దేశం చేస్తోందన్నారు. వారి ఆశయాలను కొనసాగిస్తూ కమ్యూనిస్టు విప్లవోద్యమ నిర్మాణానికి తన జీవితాన్ని అంకితం చేసిన కామ్రేడ్ విజయ్శర్మ సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. అమరుల త్యాగస్ఫూర్తిని భావితరాలకు చాటిచెప్పాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. జూలై 27న జరిగే సంస్మరణ సభకు కార్మికులు, కర్షకులు, మేధావులు, యువతతో పాటు అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ పేదల సంఘం జిల్లా నాయకులు రాథోడ్ నాందేవ్, ఓపీడీఆర్ జిల్లా నాయకుడు రాథోడ్ లాల్సింగ్, జాదవ్ గణేష్ మహారాజ్, ఆడే రవీందర్, ఆడే దేవరావు, రాథోడ్ బాపురావు, డీఎస్వో జిల్లా నాయకుడు రాథోడ్ మహేష్, అందారే రాజేశ్యామ్, గడ్డం నకులుడు, టేకుల వెంకటేష్, రాథోడ్ సునీల్, ఇంద్రాల శ్రీహరి, జాదవ్ నరేష్, జాదవ్ అరుణ్కుమార్, చాకటి మాణిక్రావు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల హక్కుల సాధనకు మందకృష్ణ పోరాటం ఆదర్శం

**ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మల్యాల అశోక్**

**మండలంలో 32 ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం**



**జననినాదం,తిర్యాణి 07:** ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ చేసిన ఉద్యమాలు మాదిగల సామాజిక న్యాయం, హక్కుల సాధనకు మార్గదర్శకంగా నిలిచాయని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మల్యాల అశోక్ అన్నారు. మంగళవారం తిర్యాణి మండల కేంద్రంలో నిర్వహించిన ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం, మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకల్లో ఆయన మాట్లాడారు.మందకృష్ణ మాదిగ నిరంతర పోరాట ఫలితంగానే మాదిగల రిజర్వేషన్ వర్గీకరణకు మార్గం సుగమమైందని పేర్కొన్నారు. ఆయన పోరాట స్ఫూర్తిని ప్రతి కార్యకర్త ఆదర్శంగా తీసుకుని సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం, మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను మండలంలోని ప్రతి గ్రామంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తిర్యాణి, సుంగాపూర్, గంబురపట్టు గ్రామాల్లో జెండా ఆవిష్కరణ, కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహించి శుభాకాంక్షలు తెలిపినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తిర్యాణి గ్రామ సర్పంచ్ రాజేష్, ఉపసర్పంచ్ చేని కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నైతం రాంచందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దే విజయ్, యువజన అధ్యక్షుడు పున్నం కుమార్, నాయకులు పేరుమండ్ల వెంకటేశం, బొల్లం వెంకన్న, తాళ్ల శ్రీనివాస్ గౌడ్, కోట్నక గణపతి, బూసి సంతోష్, షేర్ల ఎల్లయ్య, మెరుగు వెంకటేశం, గద్దేల మొగిలి, పుల్లూరు శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## సాదాసీదాగా సర్వసభ్య సమావేశం.



**హోళగుంద,07:** మండల కేంద్రంలో మంగళవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నూర్జహాన్ బి అధ్యక్షతన,వైస్ ఎంపీపీ గాదెమ్మ,ఎంపీడీఓ సయ్యద్ ఉమర్ ఆధ్వర్యంలో సాదాసీదాగా సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎంఈఓ-1 సుధారాణి మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయల కొరత ఉండేదని అయితే ఇటీవల జరిగిన మెగా డీఎస్సీ ద్వారా 124 మంది నూతన ఉపాధ్యాయులు వచ్చారని చెప్పారు.దీంతో ఉపాధ్యాయుల కొరత తగ్గిందని చెప్పారు.ఇందులో ఎంపీటీసీలు మల్లికార్జున,కెంచప్ప మాట్లాడుతూ మండలంలో ఎస్సి హాస్టల్ నిరుపయోగంగా మారిందని దీన్ని పునర్దించాలని డిమాండ్ చేశారు.అలాగే గేజ్జెహాల్లి గ్రామంలోని పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల కోసం ప్రభుత్వం మురుగుదొడ్లు ఏర్పాటు చేసింది అయితే వాటికి తాళం వేసి ఉంటారని విద్యార్థులకు సమస్యగా మారిందని,సమస్య పరిష్కరించాలని కోరారు.అనంతరం ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి మాట్లాడుతూ మండలంలో 49 అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు గర్భవతులకు బాధితులకు,పోషకాహారం అందిస్తున్నామని మరియు గజ్జెహల్లి గ్రామంలో ఒకేచోటే అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయన్నారు.దీనివల్ల చిన్నారులకు గర్భవతులకు దూరం అవుతుందని ఎంపిటిసి కెంచప్ప తెలిపారు.అలాగే మండల కేంద్రంలో అంగన్వాడి సెంటర్లు పెంచాలని గాదిలింగ ఎంపీడీఓ సయ్యద్ ఉమర్ కు వినంతి పత్రం సమర్పించారు.తదనంతరం ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రాంలీలా మాట్లాడుతుండగా సులువాయి,వందవాగిలి,గేజ్జహల్లి,నేరనికి గ్రామాల్లో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందని నిలదీశారు.ఇకపై నీటి సమస్యలు లేకుండా చర్య తీసుకుంటామని చెప్పారు.అలాగే తుంగభద్ర దిగువ కాలువకు నీళ్లు లేకపోవడంతో గ్రామంలో చెరువులో నీరు లేకపోవడంతో సమస్య ఏర్పడిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు,అన్ని శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

**ఆటో సీజ్.. అమీర్ ఖాన్పై 6ఏ కేసు**



జననినాదం,కాగజ్ నగర్ 07: మండలంలోని భట్పల్లి గ్రామం వద్ద పీడీఎస్ (రేషన్) బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ఆటోను ఎన్ఫోర్స్మెంట్ అధికారులు మంగళవారం పట్టుకున్నారు. ఆటోలో 10 బస్తాల్లో ఉన్న సుమారు 4.97 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని వాహనాన్ని సీజ్ చేసి అమీర్ ఖాన్పై 6ఏ కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని స్థానిక రేషన్ డీలర్కు అప్పగించినట్లు తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థ బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేయడం, తరలించడం, విక్రయించడం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

Printed, Published and Ownedby **JADAV ROHIDAS,** and Printed at RATNA GRAPHICS Printing press (Name&Adress) 2-3-703/7,Tirumalanagar colony,amberpet,policeline,Hyderabad,Telangana-500013 Published from H.No 12-27 Village;FatkalMangi,Mandal;Lingapur, Kumrambheem Asifabad, Adilabad,Mancherial,TELANGANA-504293.**Editor: JADAV ROHIDAS.RNI NO:TGTEL/25/A0870, Email: jananinadam@gmail.com**.Phone no:9550100197,9490111460